శ్రీ రామచంద్ర మిషన్

ECHOES

ఇండియా

న్యూస్‌లెటర్

# మాస్టర్‌గారి వార్తలు

## హైదరాబాద్: మార్చి 6 నుండి 9 వరకు

గౌరవనీయులైన కమలేష్ మాస్టర్‌గారి ఆకస్మిక సందర్శనను గురించి హైదరాబాద్ ప్రాంత అభ్యాసులకు కొన్ని గంటల ముందు మాత్రమే సమాచారం అందింది. తూముకుంట, జోనల్ ఆశ్రమమునకు చేరుకొని, సత్సంగమును నిర్వహించిన తరువాత ఆయన మాట్లాడుతూ, "నాకు ఇది ముఖ్యమైన సందర్శన. ఎందుకంటే మన గురువర్యుల మహాసమాధి అనంతరం ఇది నేను చేస్తున్న మొదటి హైదరాబాద్ సందర్శన. భారత దేశంలో సందర్శించిన మొట్టమొదటి కేంద్రముగా ఇది నా స్మృతి పథంలో నిరంతరము ఉంటుంది" అన్నారు. మాస్టర్‌గారిని భౌతిక రూపములో కలుసుకోవడం కంటే హృదయ అనుసందాన్ని పెంపొందించుకోవడం ముఖ్యమని నొక్కి వక్కాణించారు.

మార్చి 7వ తారీఖున బి.హెచ్.ఇ.ఎల్ ఆశ్రమమును ప్రారంభించి 2 సత్సంగాలు నిర్వహించారు. ప్రార్థనాపూర్వకంగా 3 సలహాలను (suggestions) (వీటిని గూర్చి మాస్టర్‌గారి ఉపన్యాసాలలో ముందే చెప్పారు) పాటించడం వలన కలుగు ప్రభావం మరియు సాధనను క్రమం తప్పకుండా చేయవలసిన ఆవశ్యకతను ఆయన పునరుద్ఘాటించారు. తరువాత చారీజీ చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటైన కన్హ ప్రాజెక్టును సందర్శించాలని మాస్టర్‌గారు నిర్ణయించారు.

మార్చి 8 వ తారీఖున తూముకుంట ఆశ్రమంలో సత్సంగ్ నిర్వహించారు. మన హృదయాలను ఈ ప్రపంచంలో ఉన్న అసమానతలనుండి ప్రేమను పెంపొందించుకోవడం ద్వారా రక్షించుకోవచ్చునని ఆయన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రిసెప్టర్‌ల సమావేశములో మాట్లాడుతూ, పనికి సంబంధించిన పలు అంశాలను విశదీకరించి, వారి పనికి అందుబాటులో ఉన్న క్రొత్త పద్ధతులను తెలియజేసారు. సాయంత్రపు సంత్సంగ్ తరువాత కన్హ ఆశ్రమానికి వెళ్ళారు.

మార్చి 9 వ తారీఖున కన్హ ఆశ్రమంలో సత్సంగ్ నిర్వహించి, కన్హ ప్రాజెక్ట్ కు సంభందించిన ప్రత్యేకతలను మరింతగా పరిశీలించారు.





## మహారాష్ట్ర పర్యటన

**ముంబాయి : మార్చి 13 నుండి 15 వరకు**

మార్చి 13వ తారీఖు శుక్రవారంరోజున మాస్టర్‌గారు ముంబయి చేరుకొని, బద్లాపూర్‌లో ఉన్న క్రొత్త ఆశ్రమ స్థలాన్ని సందర్శించారు. సత్సంగ్ నిర్వహించి, కమిటీ సభ్యులకు ఆశ్రమ స్థల అభివృద్ధికి సంబంధించి కొన్ని సూచనలను చేసారు. పన్వేల్ ఆశ్రమమునుండి వెళుతున్నప్పుడు ఆయన ఒక మొక్కను నాటారు.

ముంబయిలో సత్సంగములు నిర్వహించి, ప్రిసెప్టర్‌లను కలిసి, అభ్యాసులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భౌతిక, ఆధ్యాత్మిక జీవితాలను సమతుల్యతతో జీవించాలని పేర్కొన్నారు. అనగా ప్రతి ఒక్కరు ఎటువంటి ఆదర్శవంతమైన భౌతిక జీవనం కలిగిఉండాలంటే, అది ఆధ్యాత్మిక మార్గమునకు సులువుగా బాటలు వేయగలిగినదై ఉండాలి అని వివరించారు.

మార్చి 14వ తారీఖు శనివారం రోజున సత్సంగానంతరము మాస్టర్ తన స్వానుభావాలను గూర్చి మాట్లాడుతూ, "బాధ అందరికి సాధారణంగా ఉన్నప్పటికీ, దానిని అనుభవించు విధానమును ఎవరికి వారు ఎన్నుకొనే అవకాశం ఉంది." అన్నారు. తనకు కూడా బాధలు ఉన్నాయని, కాని వాటి వలన ఆయన బాధను అనుభవించలేదని వివరించారు. ముంబయి కేంద్రమునకు చాలా దూరం ఉన్న సెంటర్లనుండి, పూణే, అహ్మదాబాద్, సూరత్, సోలాపూర్, చిక్లి, ఔరంగాబాద్, నాసిక్ మరియు గ్రేటర్ ముంబయి ప్రాంతాలనుండి, ఆదివారం ఉదయం పెద్ద సంఖ్యలో వచ్చిన అభ్యాసులను చూసి ఆయన చాలా ఆనందించారు.

ప్రిసెప్టర్‌లను ఉద్దేశించి మాట్లాడిన తరువాత ప్రశ్నలు-సమాధానముల కార్యక్రమము జరిగింది. ఈ చర్చాగోష్ఠి నుండి కొన్ని ముఖ్య విషయాలను క్రింద పొందుపరచడం జరిగినది.

బాబూజీ చెప్పిన ప్రకారం మన నిజమైన జీవితం పరబ్రహ్మముతో కలిసిపోయిన తరువాతనే ప్రారంభమవుతుంది. ఒక చిన్న జీవితం వివాహమైన తరువాత ప్రారంభమైనట్లుగా ఇది ఉంటుందని ఆయన వివరించారు.

శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





ధ్యాన సమయంలో వచ్చిన ఆలోచనలకు ఎలా స్పందించాలని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ "ధ్యాన సమయంలో ఆలోచనలు రావడం అనేది సర్వ సాధారమైన విషయం. ఆలోచనలు లేని స్థితినిపొందడం ఆదర్శవంతమైన స్థితి కాదు. ఏదైనప్పటికీ దివ్య జ్యోతి యొక్క ఆలోచనను ప్రతి క్షణం మనలోనే ఉంచుకొంటే, ఇతర ఆలోచనలకు సంబంధం లేకుండా ధ్యానం చేసుకొనవచ్చును" అన్నారు.

ఆదివారం సత్సంగమైన తరువాత మధ్యాహ్న భోజనాన్ని త్వరగా ముగించుకొని, ఆయన నాసిక్‌కు బయలుదేరారు.

## మహారాష్ట్ర మధ్య ప్రాంతం : మార్చి 15 – 19 మార్చి

మాస్టర్‌గారు **నాసిక్** ఆశ్రమమును మధ్యాహ్న సమయంలో రోడ్ ప్రయాణం చేసి చేరుకొన్నారు, అప్పటికే ఆశ్రమములో హాజరై ఉన్న 300 మంది అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు. అశ్రమ స్థలంలో తాత్కాలికంగా నిర్మించిన ధ్యాన మందిరమును ఆయన ప్రారంభించారు. ఒక గంటసేపు యువ అభ్యాసులతో జరిగిన కార్యక్రమములో ఆయన క్రొత్త అభ్యాసులు, సమయంను వృధా పరచడం, టి.వి చూడడం, ఆధునిక కుటుంబ జీవితము మొదలైన అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చి, మనల్ని మనం ఎలా అభివృద్ధి చేసుకోవచ్చునో తెలియజేసారు.

మార్చి 16వ తారీఖున సత్సంగము, అల్పాహారానంతరం ఔరంగాబాద్‌కు వెళుతూ, మార్గమధ్యములో **యోలా** అనే సేటిలైట్ సెంటర్ (Satellite Center) వద్ద ఆగి, సత్సంగ్ నిర్వహించారు. 12 మంది క్రొత్త అభ్యాసులు పరిచయం చేయబడ్డారు. మధ్యాహ్న భోజనానంతరము మరలా రోడ్ ప్రయాణంచేసి, సుమారు 3.00 గంటల సమయంలో **లసూర్** సెంటర్‌ను చేరుకొన్నారు. ధ్యాన మందిరానికి కేటాయించిన స్థలములో ఒక చెట్టుక్రింద సుమారు 50 మందికి సత్సంగ్ నిర్వహించారు. అక్కడ హాజరైనవారందరికీ ఇది ఒక తీపి జ్ఞాపకం.

కమలేష్ మాస్టర్‌గారు ఔరంగాబాద్‌కు సాయంత్రం 4 గంటలకు చేరుకొన్నారు. **ఔరంగాబాద్** ఆశ్రమములో సత్సంగము ప్రారంభించడానికి ముందు, ప్రేమతో ధ్యానం చేయవలసిన ఆవశ్యకతను పేర్కొంటూ ఒక చిన్న ప్రసంగాన్నిచ్చారు.

మార్చి 17వ తారీఖున "ధ్యానమును అనుభూతి చెందుట" (Experience Meditation) అనే అంశముపై ప్రసంగించడానికి, ఔరంగాబాద్‌లోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలకు వెళ్ళారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆహ్వానించబడినవారితో కలిపి సుమారు 200 మంది ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు. జ్ఞానం కలిగిఉండుట కన్నా అనుభవము ద్వారా నేర్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ధ్యానము యొక్క స్వభావమును, సహజ మార్గ పద్ధతికి ప్రాణాహుతి ఇచ్చిన లోతైన మద్దతులను వివరించారు. విశ్రాంతిని పొందే ఉపాయము (Technique of relaxation) ను కూడా ఆయన వివరించారు. అక్కడున్నవారందరూ పాల్గొనడానికి ఇష్టపడగా, కార్యక్రమపు చివర్లో 40 మంది కంటే ఎక్కువ విద్యార్థులు సాధన చేయడానికి ఆసక్తి కనబరిచారు.

దీని తరువాత మాస్టర్‌గారు **చిఖ్లి** సెంటర్‌ను సందర్శించి, 22 మంది క్రొత్త అభ్యాసులతో కూడిన సుమారు 250 అభ్యాసులకు సాయంత్రపు సత్సంగము నిర్వహించారు. సత్సంగానంతరం హిందీలో 35 నిమిషాలు ప్రసంగించారు. అభ్యాసులతో కలసి రాత్రి భోజనం చేసిన తరువాత ప్రతిఒక్కరికీ స్వయంగా ప్రసాదాన్ని అందించారు.

మార్చి 18వ తారీఖున ఉదయం సత్సంగానంతరము **జల్నా** సెంటర్‌ను చేరుకొని, సత్సంగమును నిర్వహించి, ఒక అభ్యాసిచే విరాళము ఇవ్వబడిన స్థలమును భవిష్య ధ్యాన కేంద్రముగా తీర్చిదిద్దడానికై సందర్శించారు.







శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





ఔరంగాబాద్‌కు తిరిగి వస్తున్నప్పుడు సాయంత్రపు సత్సంగము అక్కడ నిర్వహించి, హిందీలో అభ్యాసులతో మాట్లాడుతూ, వారి వారి జీవితాలలో మార్పు తీసుకురావడానికి వారిని ప్రోత్సహించారు. ఆయన అభ్యాసులందరిలో ఒకడిననే భావన ఆయన ఉన్నన్ని రోజులు పరిఢవిల్లింది.

మార్చి 19వ తారీఖున అహ్మద్‌నగర్ సెంటర్‌లో ఉదయపు సత్సంగము "ఓం గార్డన్ మంగళ్ కార్యాలయం" లో నిర్వహించిన తరువాత, ఆయన ఒక వృద్ధ అభ్యాసి ఇంటికి వెళ్ళారు. ఔరంగాబాద్‌కు తిరిగిరావడానికి బదులుగా ఆయన పూణే వెళ్ళడానికి తన ప్రణాళికను మార్పు చేసుకొన్నారు.

### పూణే: మార్చి 19 నుండి మర్చి 22 వరకు

కమలేష్ మాస్టర్‌గారు తనతో పాటు ప్రయాణిస్తున్న చిన్న అభ్యాసుల సమూహంతో సాయంకాలానికి పూణేకు చేరుకొని, ఒక అభ్యాసి ఇంట్లో సత్సంగమును నిర్వహించారు. 20వ తారీఖున, **పన్షెట్** రిట్రీట్ సెంటర్‌కు వెళ్ళి, ఉదయం, సాయంత్రపు సత్సంగములు నిర్వహించారు. ఇలా ఆయన తన పూణే పర్యటన ముగిసే వరకు చేసారు. 15 మంది క్రొత్త ప్రిసెప్టర్‌లను తయారుచేసి, అభ్యాసులందరిని ఉద్దేశించి చాలా ప్రసంగాలు చేసారు. ఈ ప్రసంగాల పరంపరలో, ఒక ప్రసంగంలో "జీవితములో పరిస్థితులకు అతీతముగా ప్రేమ మన హృదయాలనుండి ప్రవహించాలి. అది మరుగుపడిన నీటిలా కాకుండా, ప్రవహిస్తున్న నదిలా ఉండాలి" అని బోధించారు. మరియొక కార్యక్రమములో "హృదయము ఎల్లప్పుడూ, సత్యమునే చెబుతూ మనకు సరైన మార్గదర్శకమునిస్తుంది. లోభము, అహంకారములు మధ్యలో ప్రవేశించి, ఆ మార్గమునుండి తప్పిస్తాయి. హృదయము చూపిన మార్గమును అనుసరించడానికి ప్రతీ ఒక్కరికీ ధైర్యము కావాలి. ఎల్లప్పుడూ మీరు మీ హృదయమును అనుసరించండి" అని ఉద్భోదించారు.

మాస్టర్ కాటేజ్‌లో ఆయన క్రొత్త అభ్యాసులను కలుసుకొంటూ, ముందునుంచీ ఉన్న అభ్యాసులతో ముచ్చటిస్తూ, నిరంతరంగా సాగే తన పనిని చేసుకొంటూ, సంతోషంగా గడిపారు. ప్రతీరోజు సాయంత్రం ఖడక్వాస్ల ఆనకట్ట ఒడ్డు వెంట సాగే తన ఆహ్లాదకరమైన నడకను ఆయన చాలా ఆనందించేవారు. అక్కడ కొన్ని క్షణాలపాటు నిశ్శబ్దంగా కూర్చొన్నతరువాత, అభ్యాసులతో, పిల్లలతో మాట్లాడుతూ, తన నిష్కాపట్యత మరియు ప్రతిఒక్కరి పట్ల తను చూపించే ప్రేమలతో అందరినీ మంత్రముగ్ధులను చేసేవారు.

## కోస్తాంధ్ర పర్యటన

### ఏప్రిల్ 2 నుండి 12 వరకు

గౌరవనీయులైన కమలేష్ మాస్టర్, ఏప్రిల్ 2 వ తారీఖున, ఉదయం 6:30 నిమిషములకు ధ్యానంలో కూర్చొన్నారు. కోస్తాంధ్ర ప్రదేశ్ తోసహా చాలా సెంటర్లను సందర్శించే తన యాత్రను గూర్చి ఆయన మాస్టర్‌లందరికీ ప్రార్థన చేసారు. చారీజీ ఈ సెంటర్లన్నింటినీ మరల సందర్శించాలని కోరుకొన్నారని, కానీ కొన్ని కారణాలవల్ల అది జరగలేదని ఆయన తెలియజేసారు.

ఉదయం 9 గంటలకు **సూళ్ళూరుపేట** చేరుకొని, అప్పటికే చేరుకొనిఉన్న 120 మంది అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు. ఒక లఘు సందేశం ఇచ్చిన తరువాత **నెల్లూరు** సెంటర్‌కు బయలుదేరారు. తరువాతి రోజు, నెల్లూరు పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న **మన్నవరప్పాడు**లో నిర్మించిన సులోచనా సదన్ ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఆయన ప్రసంగిస్తూ, "సంస్కారములు, అహంకారము వేర్వేరు అంశాలు. అహంకారము, సంస్కారములతో ఏ విధమైన సంబంధము కలిగి ఉండదు. మనము 'నేను ఈ పని చెయ్యను' లేదా 'నేను నా భార్యను (లేక భర్తను) సరిగా చూడను ' అని నిర్దేశించుకొంటే, అది మన మనస్పూర్తిగా తీసుకొన్న నిర్ణయం అవుతుంది.

తన పర్యటనను కొనసాగిస్తూ, ఆయన **కావలి** ఆశ్రమమును సందర్శించి **ఒంగోలు** ఆశ్రమములో ఏప్రిల్ 4 నుండి 6 వరకు ఉన్నారు.





ఆయా సెంటర్ల మరియు చుట్టుప్రక్కల సెంటర్లనుండి పెద్ద సంఖ్యలో తమ ప్రియతమ మాస్టర్‌ను చూడడానికి తరలివచ్చిన అభ్యాసులకు సత్సంగములు నిర్వహిస్తూ, అభ్యాసులతో పిల్లలతో మాస్టర్‌గారు సమయము గడిపారు. ఏప్రిల్ 6 వ తారీఖున చిలకలూరిపేట వెళుతూ మార్గమధ్యంలో **యనమదల** అనే చిన్న గ్రామమును సందర్శించి, సహజ మార్గమును గూర్చి తెలుసుకోవాలనుకొన్న 250 మంది స్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తన సందేశములో 'జీవిత లక్ష్యం' మరియు 'ధ్యానము యొక్క ఆవశ్యకత' అనే అంశాలను ప్రస్తావించారు.

కమలేష్ మాస్టర్‌గారు **చిలకలూరిపేట** చేరుకొని సత్సంగానంతరము ఆశ్రమానికై శుభ సంకల్పం చేసి, ఒక క్లుప్తమైన సందేశాన్నిచ్చారు. స్థానికంగా ఉన్న అభ్యాసులకు చెట్లు నాటాలని తన సందేశంలో సూచించారు. **కాకభూషంది** ఆశ్రమమువలే అన్ని ఆశ్రమములు సస్యశ్యామలంగా , ప్రశాంతముగా ఉండాలని లాలాజీ కోరుకొనేవారని చెప్పారు. చెట్లు ప్రాణాహుతిని గ్రహించి వాటిలో ఉంచుకొంటాయి కానీ మనిషి మాత్రం ప్రాణాహుతిని తనలో ఉంచుకోగలడు లేదా పోగొట్టుకోగలడు. అందువలన ఎక్కువ చెట్లను పెంచడం వలన ఆశ్రమం శక్తితో నింపబడి ఉంటుంది.

మధ్యాహ్న సమయానికి ఆయన **కొలకలూరు** ఆశ్రమానికి చేరుకొని సత్సంగ్ నిర్వహించారు. కోస్తాంధ్ర అభ్యాసులు పెద్ద సంఖ్యలో హాజరవ్వడం కొనసాగుతూనేఉంది. మధ్యాహ్న సమయములో ఆయన విశ్రాంతి తీసుకొంటూ "గురు పరంపర ఈ పర్యటనను అనుసరిస్తూ ఉన్నది. వారు ఈ ప్రపంచం మొత్తమ్మీద ప్రత్యేకమైన పనిని చేస్తున్నారు" అన్నారు. మానవాళి మంచికి, దాని మనుగడకు ఆధ్యాత్మిక వికాసము అవసరం.

ఏప్రిల్ 7వ తారీఖున ఉదయం 8.30 కు కమలేష్ మాస్టర్‌గారు **గుంటూరు** ఆశ్రమానికి విచ్చేశారు. సుమారుగా 400 అభ్యాసులు ఆయనను స్వాగతించారు. సత్సంగమైన తరువాత ఆయన పరిసరాలాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన ఆశ్రమ సందర్శనకు గుర్తుగా 3 మామిడి మొక్కలు నాటారు. ఉదయం 10.30 కు విజయవాడ బయలుదేరి వెళ్ళారు.

విజయవాడ కు వెళ్ళేదారిలో ఉన్న కే.ఎల్.యూనివర్సిటిలో విజయవాడ టీమ్ చే నిర్వహించ తలపెట్టిన ఓపెన్ హౌస్ కార్యక్రమమునకు కమలేష్ మాస్టర్ హాజరయ్యారు. జీవితములో ధ్యానము యొక్క అవసరమును గూర్చి వివరించిన పరిచయాత్మక సందేశమును సుమారుగా 300 విధ్యార్ధులు మరియు ఉపాధ్యాయ బృందము ఎంతో ఆసక్తితో విన్నారు. తన ఉత్తేజకరమైన సంభాషణ అనంతరం మాస్టర్ విశ్రాంతి ని పొందే కార్యక్రమము (Relaxation Session) ను నిర్వహించారు. తక్షణం , ఆ కార్యక్రమములో పాల్గొన్న వారందరు అతి గంభీరమైన స్థితిలోనికి జారుకొన్నారు. తరువాత ఆయన విధ్యార్ధులందరికీ మొదటి సిట్టింగ్ ఇచ్చి, తరువాతి రోజులలో దూరంనుండే సిట్టింగ్స్ (remote sittings) ఇచ్చి, పరిచయాత్మక సిట్టింగును పూర్తి చేసారు.

**విజయవాడ** ఆశ్రమములో తమ హృదయాలలో ఉన్న ప్రేమను వ్యక్తంచేస్తూ సుమారు 40 మంది పిల్లలు మాస్టర్‌కు హృదయపూర్వక స్వాగతం పలికారు. సత్సంగానంతరం ఆశ్రమమునకు ప్రక్కనే ఉన్న SMSF భవనాన్ని సందర్శించారు. ఆయన మెళుకువలను వివరించి, ఈ స్థలమును చాలా పదిలంగా, వాంచనీయంగా ఉపయోగించాలని, ఇది నగరం నడి బొడ్డున ఉండడంవలన దీని విలువ చాలా ఎక్కువని సెంటర్-ఇన్-చార్జ్ (CIC)కు సూచించారు. ఆశ్రమాన్ని మంచి ఆకారముతో రూపకల్పన చేయడానికి,ఆయన 2 ఘనమైన భవనాలను నిర్మించాలని సూచించారు. ఆరోజు సాయంత్రం తన కాటేజ్‌లో జరిగిన సంభాషణాకార్యక్రమములో కోరికలకు అవసరాలకు తేడా వివరించారు. సహజ మార్గ ప్రార్ధనలో కోరికలను ప్రస్తావించడంపై మనలను దృష్టి పెట్టి ఆలోచించమని చెప్పారు.

ఏప్రిల్ 8వ తారీఖు ఉదయం, ఆయన సత్సంగ్ నిర్వహించి ఒక చిన్న ఉపన్యాసమును ఇచ్చారు. మన విశాల హృదయాలతో కొత్త అభ్యాసులను స్వాగతించాలని , వారికి సహజమార్గ అనుభవమునకు తగినట్లుగా మనము వారికి వాతావరణము కల్పించాలని ఆ ఉపన్యాసములో పేర్కొన్నారు.







ఆ తర్వాత ఏలూరు మీదుగా **రాజమండ్రి** ఆశ్రమానికి చేరుకుని అక్కడ ఇచ్చిన సందేశంలో ఆశ్రమాల ప్రాంగణంలో చెట్లు నాటి వాటిని సంరక్షించవలసిన బాధ్యత గురించి మరొకసారి చెప్పారు.

9వ తేదీన **అమలాపురం, యానాం** కేంద్రాలను సందర్శించి సాయంత్రానికి **కాకినాడ** ఆశ్రమానికి చేరుకున్నారు. సత్సంగం తర్వాత ఆయనిచ్చిన సందేశంలో నిరంతరం,ఏకరీతిగా, అవిశ్రాంతంగా సాధన కొనసాగించవలసిన బాధ్యత గురించి ప్రస్తావించారు,"చిన్న చిన్న ప్రయత్నాలే చివరికి పెద్దగా అవుతాయి. మొదట్లో చేసే చిన్న ప్రయత్నాలేవి అంత గొప్పగా అన్పించకపోవచ్చును, కాని వర్షపు నీరు పైనుండి చుక్కలుగా రాలుతున్నట్లు మన హృదయంలో సృష్టించబడిన ప్రతీచిన్న స్థితి సమీకరించబడుతుంది. అప్పుడు ఆ స్థితులను నీటి చుక్కలుగా ఆవిరైపోకుండా మనం కాపాడుకుంటూ పురోగమిస్తే అవన్నీ కలిసి ఒక సాగరమవుతుంది. నా ఈ సాగరం గురువర్యులనే మహాసాగరంలో విలీనమయినప్పుడు, చూడండి, అక్కడుండే అందం, మహాద్భుతం."

10వ తేదీన **మధ్యాహ్నం** కమలేష్ భాయి వైజాగ్ నుండి 40కి.మీ.దూరం లోనున్న **సంపాతిపురం** ఆశ్రమానికి చేరుకున్నారు. సాయంత్రం అభ్యాసులతోపాటు ఆరుబయట కూర్చుని, హైదరాబాదులోని కాన్హా శాంతివనం ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, అది సహజమార్గ అభ్యాసులకు మక్కా లాంటిదవుతుందన్నారు. ఆ తర్వాత ఆయన శాస్త్రీయవిజ్ఞానం, ఆధ్యాత్మికత గురించి కొంతసేపు చర్చించారు. రాత్రి భోజనం తర్వాత స్థానిక అభ్యాసులతో భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాల గురించి చాలాసేపు మాట్లాడారు, ఆధ్యాత్మికత గురించి అభ్యాసులడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. మరుసటిరోజు సోమరితనం గురించి ఒక అభ్యాసి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, "మన క్రియాశూన్యత కూడా సంస్కారాలను సృష్టిస్తుంది.కొన్ని రకాల పనులను చేయలేని మన అశక్తత, వాటిపై మనం చేసే అనవసర ఆలోచనలు కూడా సంస్కారాలు ఏర్పడేందుకు కారణమవుతాయి," అన్నారు.

12వతేది ఉదయం 7.30 గంటలకు సత్సంగం నిర్వహించిన తర్వాత కోస్తాంధ్ర పర్యటన ముగింపు సందర్భంగా మాట్లాడుతూ, మనలోని నిజమైన మార్పును గమనించినప్పుడే ఇతర సాధకులు సహజమార్గం వైపు ఆకర్షితులవుతారని, అందుచేత ప్రతీ అభ్యాసి అంకితభావంతో సాధన చెయ్యాలని ప్రోత్సాహించారు. ఆ తర్వాత ప్రశిక్షకులు అభ్యాసులతో కూడిన ఇష్టాగోష్టిలో పాల్గొంటూ,సంస్థ విస్తరణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.ఆ రోజు మధ్యాహ్నం వాలంటీర్లతో కలిసి భోజనం చేసి, ఒక గంట సేపు వారితో మాట్లాడారు. పర్యటన ముగింపు గురించి ప్రస్తావిస్తూ, ఆధ్యాత్మిక సమావేశాలకు రావడం, అభ్యాసులు కనబరచిన క్రమశిక్షణ తనసెంతో ప్రభావితం చేసిందన్నారు. ఆ తర్వాత ఆయన హైదరాబాదుకు రైల్లో బయల్దేరారు.

## హైదరాబాదు : ఏప్రిల్ 13

సుమారు 10 గంటలకు మాస్టర్ హైదరాబాదుకు చేరుకొని దోమలగూడ యోగాశ్రమానికి వెళ్ళారు.అక్కడ 2000కు పైగా అభ్యాసులు ఆయన కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. సత్సంగం నిర్వహించిన తర్వాత ఆయన క్లుప్తంగా ఇచ్చిన సందేశంలో2015 మార్చి 31 వతేదిన బాబూజీమహరాజ్ ఇచ్చిన విస్పర్స్ సందేశాన్ని చదివారు. కాన్హా శాంతివనం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా వెలుగొందుతుందని చెబుతూ, దానిని నిజమైన వనంలా మార్చేందుకు అక్కడ 50,000 చెట్లు నాటాలని అభ్యాసులను ప్రోత్సహించారు. ఈ ప్రాజెక్టుకు కనీసం 2000 మంది వాలంటీర్ల అవసరం ఉంటుందన్నారు. కాన్హాలో కొన్ని గంటలుండి, సాయంత్రం ఢిల్లీకి వెళ్ళిపోయారు.

## ఉత్తర భారత పర్యటన : ఏప్రిల్14 నుండి20 వరకు

మాస్టర్ 14వతేది గుర్గావ్ ఆశ్రమంలో ఉదయం,సాయంత్రం సత్సంగాలు నిర్వహించిన తర్వాత ఒక సందేశాన్ని ఇచ్చారు.

15వతేది ఉదయం ఆయన ఢిల్లీ నుండి **లక్నో**లోని అమౌసి విమానాశ్రయం చేరుకున్నారు. సేరుగా ఆశ్రమానికి వెళ్ళారు. ఉదయం ఫలహారం తర్వాత కొంత విశ్రాంతి తీసుకొని, బాబూజీ మహరాజ్ గారి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించడానికి వినియోగించిన ప్రదేశం యొక్క చిత్రాన్ని పరిశీలించారు. దానిని ఇంకా మెరుగుపరచడానికి కొన్ని సూచనలిచ్చారు. కారులో ఆ ప్రదేశం అంతా తిరిగి చూసి, ధ్యానమందిరానికి వచ్చి సత్సంగ్ నిర్వహించారు. తర్వాత ఒక సందేశమిచ్చారు.

16వతేది ఉదయం లక్నో నుండి బయల్దేరి 9.00గంటలకు **షాజహాన్‌పూర్** ఆశ్రమ పరిసరాలకు చేరుకున్నారు. ఉత్సాహవంతులైన అభ్యాసులు రహదారికిరువైపులా నిలబడి పూలమాలలతో, ప్రేమపూరిత హృదయాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఆశ్రమం లోకి వచ్చిన వెంటనే ఆయన బాబూజీ మహరాజ్ గారి మహాసమాధి మంటపం దగ్గరికి పోయి, పుష్పనివాళులర్పించి ఐదు నిమిషాలు ధ్యానం చేసారు. తర్వాత ధ్యానమందిరానికి వెళ్ళి సత్సంగ్ నిర్వహించారు.

ఆ తర్వాత ఆశ్రమం అంతా, ముఖ్యంగా కొత్త వంటశాల, భోజనశాల అంతా తిరిగి ఇంకా కొత్తగా నిర్మించవలసిన భవనాలకు, పునరుద్దరించవలసిన కట్టడాలకు సంబంధించిన కొన్ని

శ్రీ రామచంద్ర మిషన్

ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





సూచనలిచ్చారు. ఆ తర్వాత ఇ–మెయిల్స్ చూసుకొని, పరిపాలనా విషయాలగురించి చర్చించారు. సాయంత్రం సత్సంగ్ నిర్వహించిన తర్వాత ఒక అభ్యాసి ప్రేమపూరిత ఆహ్వానాన్ని మన్నించి, వారింటికెళ్ళారు.

ఒకానొక సందేశంలో ఆయన ఇలా అన్నారు, "మన ఆధ్యాత్మిక పురోగమనం మన ప్రవర్తనలో ప్రతిబింబించే విధంగా మనం సాధన చేయాలని లాలాజీ మహరాజ్ చెప్పేవారు."అవును. ఈయన సహజమార్గ అభ్యాసి’ అని చెప్పగలగాలి. మన జీవితాన్ని ఎలా మలచుకోవాలంటే సాయంత్రం మనం చేసే నిర్మలీకరణ యొక్క ఆవశ్యకత ఎంత మాత్రం లేకుండునట్లుగా, భగవంతుని స్మరణలో లీనమై ఉండాలి. అదే మనం అంతిమంగా సాధించవలసినది.

కమలేష్ భాయి షాజహాన్ పూర్ లో ఉన్నప్పుడు కోస్తాంధ్రలోని ఒక గ్రామపు పెద్ద సమూహానికి పరిచయాత్మక రిమోట్ సిట్టింగ్ఇచ్చారు.

17వతేది ఉదయం సత్సంగం నిర్వహించిన తర్వాత ఉపహారం చేసి, బాబూజీగారింటికి పోయి, బాబూజీ నివసిస్తూ, కార్యకలాపాలు నిర్వహిస్తుండే గదిలో సత్సంగం నిర్వహించారు.

ఆరోజు ఉదయం 9.30గంటలకు **షాజహాన్‌పూర్** నుండి **ఫతేఘర్** కు బయల్దేరారు. ఆశ్రమానికి చేరిన వెంటనే సత్సంగం నిర్వహించి, పరిసరాల అభివృద్ధికి సంబంధించిన కొన్ని ప్రతిపాదనలు చేసారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ, "గురుదేవుల సందేశాన్ని ప్రజలందరిలో విస్తరింపజేయడమే మనమిచ్చే గురుదక్షిణ. కొత్తగా వచ్చే సాధకులు తమ సాధనను కొనసాగించడమా లేదా అన్న విషయం వారిష్టానికి వదిలేయండి, అయితే ,సహజమార్గ ధ్యానం గురించి మాత్రం వాళ్ళు తెలుసుకోవాలి. వారి కోసం మన ద్వారం ఎల్లవేళలా తెరిచివుంటుందనే హామీని మనం వాళ్ళకు కలుగజేయాలి. వారినెంత మాత్రం వివర్శించకండి, ఎందుకంటే సహజమార్గం ఒక ప్రేమపథం" అన్నారు.

ఆ తర్వాత జరిగిన భోజన కార్యక్రమంలో తమ ప్రియతమ గురుదేవులు స్వయంగా వడ్డించడం చూసిన అభ్యాసుల హృదయాలు ప్రేమ, కృతజ్ఞతా భావాలతో నిండిపోయాయి. ఆ రాత్రి లక్నో ఆశ్రమంలో ఉండడానికై నిర్ణయించుకొని సాయంత్రం ఆరు గంటలకు ఫతేఘర్ నుండి బయల్దేరారు.

19వతేది ఉదయం తెల్లవారుజామునే లేచి ఇ–మెయిల్స్ చూసుకున్నారు. తర్వాత ధ్యానమందిరంలో సత్సంగ్ నిర్వహించారు. ఆ తర్వాత సందేశమిస్తూ సాధన ఖచ్చితంగా, శ్రద్ధగా, క్షుణ్ణంగా పరిశీలించుకుంటూ చేయవలసిన అవసరముందని, అది అభ్యాసుల ప్రయోజనం కోసమేనని నొక్కిచెప్పారు.

మాస్టర్ కాటేజీలోని వాలంటీర్లందరితో కలిసి మధ్యాహ్నం భోజనం చేసారు. సాయంత్రం ధ్యానమందిరానికి వచ్చి సత్సంగ్ నిర్వహించిన తర్వాత ఇచ్చిన సందేశంలో ఇలా అన్నారు, "దేనిసైనా ఆశించడం, కోరికలు పెంచుకోవడం నిలిపి వేయండి. ఉన్నదాన్ని ఉన్నట్లుగా స్వీకరించి, వాటి నుండి నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది, దుఃఖం, కోపం, ఉదాసీనతలతో కూడిన హృదయం మాస్టర్ గారి కృపను దారి మళ్ళిస్తుంది. అలా కాకుండా, ఎవరైతే అన్ని సమయాలలో సంతోషంగా, కృతజ్ఞతతో నిండి ఉంటారో వారు ఆయన కృపకు పాత్రులై, అప్రయత్నంగా త్వరితగతిలో పురోగమిస్తారు. "తర్వాత వాలంటీర్లతో కలిసి భోజనం చేసినప్పుడు అందరి హృదయాలు ఆనందంతో పులకించాయి.

20 వ తేదీ ఉ॥ 9 గం॥కు ఆయన ఆశ్రమం నుండి బయల్దేరి అమౌసి విమానాశ్రయానికి పెళ్ళి, ఢిల్లీ మీదుగా అహ్మదాబాద్ చేరుకున్నారు.



## మణపక్కం సమాచారాలు



### లాటిన్ అమెరికా, ఐబీరియన్ పెనిన్సులా అభ్యాసుల సెమినార్: 9-14ఫిబ్రవరి

ఈ సెమినార్ లో బ్రెజిల్, చిలి, కొలంబియా, ఈక్వేడర్, ఫ్రాన్స్, హైటి, మార్టినిక్, మెక్సికో, మొరొకో, పోర్చుగల్, స్పెయిన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు వెనిజులా నుండి వచ్చిన అభ్యాసులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ మూడు సత్సంగాలు, రెండు సెషన్లు జరిగేవి. ఈ సెమినార్ సదస్సు లోని పలు సమావేశాలలో ఆత్మావలోకనం తర్వాతా చిన్న సమూహాలలో చర్చలు జరిగాయి, తమ ఆలోచనలను మరియు అనుభూతులను పంచుతూ వ్యక్తిగత వ్యాఖ్యానాలు చేశారు. "మాస్టర్ గారిని అంతర్గతంచేసి వారి బోధనలను బహిర్గతం చేయడం" అనే నేపథ్యం పై కేంద్రీకరించి ప్రదర్శనల పరంపర కొనసాగింది. లాలాజీ వ ఽహారాజ్‌చే రూపొందించబడిన భావప్రసార భావ ప్రకటన సూత్రాలు (Principles of communication) ప్రముఖంగా కలిగిన ఈ సమావే శంలో, పాల్గొన్నవారు ఇతరులతో భావ ప్రసారంచేయు విధానం మరియు ఇతరుల పట్ల వారికి గల వైఖరిలో వారు చేపట్టబోయే మార్పులకు సంబంధించిన కొన్ని ప్రశ్నలకు ఆత్మపరిశీలన చేసుకొని సవ వాదానమిచ్చేలా చేసాయి. సెమినార్ సదస్సు చివరి రోజులలో చాలా వ ఽంది అభ్యాసులు ఈ ప్రశ్నలకు తమ సమాధానాలను ఇతరులతో పంచుకొని నిదర్శనంగా తమ వ్యక్తిగత అనుభవం నుండి ఉదాహరణలిచ్చారు.

ఫిబ్రవరి 13 శుక్రవారం రోజు సెమినార్ సదస్సు కు హాజరైన వారికి కవ ఽలేష్ భాయి ఉపన్యాసమిచ్చారు.ఆ ఉపన్యాసం లోని కొన్ని అంశాలు క్రింద ఇవ్వబడ్డాయి:

- మనం సంపాదించిన విజ్ఞానం మన అనుభవాల ఆధారంగా ఉండాలి, మన ఆలోచనలకు గొప్ప శక్తి ఉంది కాని అది హృదయంలోనుండి వచ్చిన అంతర్బుద్ధిగా, అనుభవాన్ని ఆధారంగా చేసుకొని ఉండాలి, అప్పుడే అది నిజమైన సత్యతత్వమవుతుంది.
- ఎక్కువగా మాట్లాడవద్దు, మన బాహ్యప్రవర్తన మన అంతరంగిక సౌందర్యరూపమే. ఆ పరిశుద్ధత, అన్నీ సవ్యంగా చేసినప్పుడు అంతఃసౌందర్యం వృద్ధి చెందుతుంది.
- మన నిర్మలీకరణ పద్ధతి అతి సమర్థవంతమైనది. అసలైన నిర్మలీకరణ పద్ధతిలో వైవిధ్యాలున్నాయి, మనం వాటిని ఇలా చేయవచ్చు: (i)నిర్మలీకరణ పద్ధతిని ఈ మూడు విధాలుగా ఉపయోగించుకోవచ్చు (ii)ఏదన్నా నిర్ణయం తీసుకునే ముందు కొద్దిసేపు నిర్మలీకరణ చేయడం వలన, ప్రతికూల నిర్ణయం లేదా ఫలితాలు రాకుండా నివారించవచ్చు (iii)ఎవరినైనా కలిసే వ ఽుందు కొద్దిసేపు నిర్మలీకరణ చేసుకోవడం ద్వారా, ఆ వ్యక్తితో కాగల సంభావ్య ఘర్షణను నిరోధించవచ్చును. ప్రతికూలమైన సంఘటన జరిగిన వెంటనే కొద్దిపాటి నిర్మలీకరణ చేయడం

## ప్రశిక్షక అభ్యర్థుల కార్యక్రమం

**మార్చి6 నుండి 15 వరకు**

ఈ సెమినార్ సదస్సు కు 43 మంది సోదరీసోదరులు హాజరయ్యారు, ప్రశిక్షకుల పనిలో ఈ మధ్యనే చేర్చిన మార్పుల గురించిన కార్యక్రమం ఇది. సహజమార్గ తత్వము, కండిషన్ ను చదవడం అభ్యాసీ యొక్క స్థితిని అంచనా వేయడం మరియు దశాదేశాలు పొందుపరచబడిన శీర్షికలపై సెషన్లు జరిగాయి.

ఈసారి కమలేష్ భాయి ఎంతో ఉదారంగా అభ్యర్థులతో మూడు సందర్భాలలో ఉపన్యసించారు. ప్రశిక్షకులు వినయంగా ఉండే అవసరముందని, వారు చేసే పనిలో ఫలానా అనే పేరు లేకుండా ఉండాలని పేరు ప్రఖ్యాతలకోసం పాకులాడకుండా, ఉత్సాహంగా సాధన చెయ్యవలసిన ప్రాముఖ్యత గురించి కూడా నొక్కి చెప్పారు. ఆడిటోయం డాబాపై ఆయన వారందరితో కలిసి విందులో పాల్గొన్నందుకు అభ్యర్థులు ఆనందించారు.

ఈ సెమినార్ అందరిలో సౌభ్రాతృత్వ భావనను కలిగించింది. కొత్త ప్రశిక్షకులు "పవిత్రమైన, ఉన్నతమైన" కార్యాన్ని చేపట్టుటకు, అలా తయారు అగుటకు ఉద్దేశించినది.







## విధి రూప కల్పన: అఖిల భారత యువత సెమినార్ సదస్సు – మార్చి 2015

ఈ సమావేశానికి 18 నుండి 25 ఏళ్ళ మధ్య వయస్సు గల, భారతదేశపు అన్ని ప్రాంతాల నుండి వచ్చిన అభ్యాసులు సుమారు 450 మంది హాజరయ్యారు. వారికి గత రెండు మాసాల నుండి ఈ–మెయిలు ద్వారా పంపబడిన వారాంతం లో చేయవలసిన కార్యక్రవాలద్వారా సిద్ధమయి వచ్చారు. దీనిలో ఈ సదస్సులో నూతన ప్రసంగాలకు కాకుండా అనుభవానికి ప్రాముఖ్యతనిచ్చారు.

ఈ కార్యక్రమం చారీజీ గారి 'బికమింగ్ విజనరీస్' ఉపన్యాసం తో మొదలైంది. సహజమార్గాన్ని పద్దతి ప్రకారం సాధన చేయడం ద్వారా ఒక అభిలాషి ఇతరులతో భావప్రసారం చేయడం (Communication), సంభాషించడం నుండి వారితో సహవాసం చేయడంలో పరిణతి చెందవచ్చని సోదరి ఎలిజబెత్ డేన్లీ వివరించారు. ఇతర కార్యక్రమాల్లో సహజమార్గ సాధనను ప్రోత్సహించే కార్యక్రమాలని పొందుపరిచారు. తమ ప్రయాణాలనుండి తిరిగివచ్చిన కమలేష్ భాయి మూడవ రోజు నుండి ప్రతిరోజు సత్సంగాలు నిర్వహించారు. సత్సంగాల తర్వాత వారిచ్చిన ఉపన్యాసాల్లోని అనేక విలువైన సూచనలు క్రింద ఇవ్వబడ్డాయి:

- ప్రార్థన చేయడం నుండి అన్ని వేళలా ప్రార్థనాపూర్వక స్థితిలో ఉండేలా ఎదగండి.
- ధ్యానం చేయడం నుండి అన్నివేళలా ధ్యానస్థితిలో ఉండేలా ఎదగండి.
- భండారాలో ఉన్నప్పుడు బావిలోకి దింపబడిన బకెట్ వంటి వారం మనం. మనమందరం బావిలోకి వేసిన చేద లాగా , అది నీటిలో మునిగిఉన్నప్పుడు నిండుగా కన్పిస్తుంది, కాని పైకి లాగిన క్షణమే కొంతనీరు చిందిపోతుంది, బకెట్టుకు రంద్రాలుంటే అది బావినుండి బయటకొచ్చేటప్పటికి దానిలోని నీరంతా బయటకుపోతుంది. ఆ రంధ్రాలు మన హృదయం లోని కోరికలు తప్ప మరేవో కావు.
- రెండు అర్థగోళాలను శూన్యం పట్టి ఉంచినప్పుడు వాటిని వేరు చేయడం చాలాకష్టం. దానిలోకి కొద్దొపాటి గాలిని ప్రవేశింపచేస్తే అవి సులభంగా విడిపోతాయి. అది శూన్యం యొక్క శక్తి. అలాంటి శూన్యాన్ని మీ హృదయంలో సృష్టించుకొండి, దానితో ఒక శక్తివంతమైన విడదీయలేని బంధం మూలముతో ఏర్పడుతుంది. హృదయం లోని ఈ శూన్యం అతి చిన్న కోరికతో సహితం నశించిపోతుంది.
- మీ తల్లిదండ్రులను ఎల్లప్పుడూ ప్రేమించండి, గౌరవించండి. వారికి బాధ కలిగించేదేది విలువైనది కాదు.
- మనలోని కోరికలు మన గమ్యానికి అవరోధాన్ని కలిగిస్తాయి, దానిలో మనం తలదూర్చకుండా ఉండడం నేర్చుకుంటే మన గమ్యం స్పష్టమౌతుంది.
- సాధనకు సంబంధించి రెండు అంశాలున్నాయి. మనం సాధన చేయడాన్నిబట్టి అది 5% మరియు సాధన పట్ల మనకు గల పైఖరికి 95% పరిగణించబడుతుంది. సాధన ఎలా చేయాలో



సేర్పబడుతుంది. వైఖరిని మనం అలవర్చుకోవాలి, అది సేర్పబడదు.

కమలేష్ భాయి కూడ రెండు ప్రశ్నోత్తర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి స్పందనలు జవాబులు హాస్యంతో కూడిఉన్నవి, అంతరంగంలో నుండే మార్గదర్శకత్వాన్ని అన్వేషించే అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆ బృందాన్ని కలవడానికి తమ ఆనందాన్ని తెలియజేశారు, భవిష్యత్తులో వారు ఉన్నతమైన పని చేయడానికి సంసిద్ధులౌతారని ఆశించారు. నా గురువర్యులు, మానవ వికాసంలో గురువర్యులపాత్ర, వ్యక్తిత్వ ప్రకటనం, ప్రేమ మరణం, శ్రీ రామచంద్రుని సంపూర్ణరచనలను ఆవ యూలాగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు.

ఆ సెమినార్ సదస్సు ముగింపుకు వచ్చినందున అందరిలో ఏర్పడిన విచారం, ఇలాంటి ముగింపుతో, అతిశయించిన ఆనందం మరియు కొత్త ఆరంభపు భావనతో పూరింపబడ్డాయి.

## తూర్పు రాష్ట్రాల ప్రశిక్షకుల సెమినార్:

**మార్చి 24 – 28, 2015**



ఈ సెమినార్ కు 'మాస్టర్ ను అంతర్గతం చేసి ఆయన బోధనలను బహిర్గతం చేయడం' అను శీర్షికనిచ్చారు. పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా, జార్ఖండ్, సిక్కిం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు నుండి నుండి సుమారు 82 మంది ప్రశిక్షకులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ఎనిమిది మంది ఫెసిలిటేటర్లు సహకరించారు. ఇలాంటి సెమినార్లకోసం చారీజీ మహారాజ్ ఇచ్చిన ప్రాథమిక లక్ష్యాలను తీసుకున్నారు. అవి: ప్రశిక్షకుల మధ్య నిజమైన సోదరత్వాన్ని పెంపొందించడం, పరస్పర సహకారాన్ని మరియు వారి ఆలోచనలను పంచుకోవడానికి ప్రోత్సహించడం.

వివిధ ఉపన్యాసాలలో మరియు చర్చలో 'చైతన్య జీవన శైలి', 'స్వచ్ఛత – విధి', "చేయడం – చేయకుండా ఉండడం' వంటివిసేపథ్యాలున్నాయి. ఈ సంవత్సర ఆరంభంలో కమలేష్ భాయి ప్రకటించిన క్రొత్త ప్రక్రియలలో ఒక దానిని ఆచరించుటతో ప్రతిసెషన్ ప్రారంభమయింది. ప్రతీ ఒక్కరికి హృదయపూర్వకత్వం ద్వారా చెప్పబడిన విశ్రాంతి పద్ధతిని సేర్చుకునే అవకాశం కూడా కలిగింది.

## వారి సందేశ విస్తరణ

ప్రకాశం జిల్లాలోని యద్దనపూడి మండలం లోగల యనమడల అను గ్రామాన్ని గౌరవనీయులైన కమలేష్ భాయి తమ ఆంధ్ర తీరప్రాంతాల పర్యటనలో సందర్శించి, ఏప్రిల్ ఆరవ తేదీన బహిరంగసభను నిర్వహించారు.సుమారు 250మంది గ్రామస్థులు సహజమార్గ ధ్యానం గురించి మరికొంత తెలుసుకోవడానికి అక్కడ సమావేశమయ్యారు."జీవిత లక్ష్యము–ధ్యానం ఆవశ్యకత"పై ఆయన సందేశాన్నిచ్చారు.(సెల్లార్ సెంటర్–ఇన్–చార్జ్)సోదరి ఉమాగంగాధర్ ఆ సందేశాన్ని తెలుగులోకి అనువదించారు.

ఆ నియోజకవర్గ M.L.A. కూడా ఈ బహిరంగసభలో పాల్గొన్నారు.ఆయన మార్టూర్ లోని వారి నియోజకవర్గ స్థాయి సమావేశంలో మరొక బహిరంగసభను నిర్వహించమని కమలేష్ భాయిని కోరారు. ధ్యానం చేయు అవసరం కలిగిన సెషన్ జరుగుతున్నప్పుడు వారడిగిన కొన్ని ప్రశ్నలకు కమలేష్ భాయి సమాధానమిచ్చారు.

M.L.A. కోరినట్లుగా ప్రకాశం జిల్లాలోని మార్టూర్ గ్రామంలో ఏప్రిల్ 16వ తేదీన మరొక బహిరంగసభ నిర్వహించబడింది. 800మంది అధికారులు మరియు అనధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సోదరి ఉమాగంగాధర్ సహజమార్గ ధ్యానపద్ధతిని మరియు మానవ జీవిత లక్ష్యాన్ని క్లుప్తంగా వివరించారు. తర్వాత డా.వెంకట్ R ఎదర గారు ధ్యానం వలన కలుగు ప్రయోజనాలను క్లుప్తంగా వివరించారు. వారిని పది నిమిషాలు ధ్యానం లో కూర్చోమని కోరారు. ధ్యానం తర్వాత అందరు విశ్రాంతిని అనుభూతి చెందారు. కొందరు అసాధారణమైన ప్రశాంతతను అనుభవించామని చెప్పారు. ఆ సమయం లో కమలేష్ భాయి షాజాహాన్ పూర్ లో ఉన్నారు. ఆయన ఈ సమావేశానికి హాజరైన 800 మందికి రిమోట్ సిట్టింగ్ ఇచ్చారు. అది 40 నిమిషాలపాటు కొనసాగింది. సిట్టింగ్ తర్వాత కమలేష్ భాయి ఆ సమావేశాన్ని ఉద్దేశించి, వారు పరిచయాత్మక సిట్టింగులను పూర్తి చేయుటకు రెండవ, మూడవ సిట్టింగులకు 17వ తేది, 18వ తేది రాత్రి 9గంటలకు కూర్చోవచ్చని చెప్పారు.ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు చాలామంది వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.



## యు–కనెక్ట్ కార్యక్రమాలు

### ఘజియాబాద్



మార్చి 29 న ఘజియాబాద్ లోని శాంతి కుంజ్ ఆశ్రమం లో ఒక్కరోజు యు– కనెక్ట్ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆగ్రా, మీరట్, హపూర్, గ్వాలియర్, ముజఫర్ నగర్, మురాదాబాద్, నోయిడా, పైశాలి, డిల్లీ, గుర్గావ్ మొదలైన సెంటర్ల నుండి కూడా కలిపి మొత్తం 80 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

సోదరుడు సుమిత్ అరోరా (C.I.C ఘజియాబాద్) మరియు, సోదరుడు హర్ ప్రీత్ బన్ (నోయిడా) సమావేశాన్ని నిర్వహించారు. యు–కనెక్ట్ ప్రోగ్రాం యొక్క ప్రధాన ఉద్దేశ్యము, ప్రయోజనం,ప్రక్రియలను పరిచయం చేసారు. ఇద్దరూ కలిసి అభ్యాసుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు వాలంటీర్లు 'ఓరియంటేషన్' మరియు 'యోగా' గురించి, 'మాదిరి కార్యక్రవాన్ని ప్రదర్శించారు. ఈ సెమినార్ చివరలో హాజరైన వారందరినీ కూడా వారి వారి ప్రాంతాలలో ఈ యొక్క స్వయం అభివృద్ధి కార్యక్రమాన్ని (SDP) తమ పాఠ్య ప్రణాళికలో చేర్చ గలిగే విద్యాసంస్థలను గుర్తించవలసిందిగా కోరారు.

### కొల్హాపూర్

కొల్హాపూర్ లోని భీమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ & టెక్నాలజీ (BIMAT) యొక్క MBA విద్యార్థులకు ప్రవేశ పెట్టబడిన SDP ప్రోగ్రాం విజయవంతంగా ముగిసింది. ఈ సంస్థ యొక్క డీన్ నుండి ఈ కార్యక్రమానికి మంచి మద్ధతు లభించింది.

ఆగస్టు 2014 నుండి 2015 వరకు మొత్తం 12 సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ పరస్పర చర్చా కార్యక్రమాలకు 31 మంది విద్యార్థులు హాజరవటమే కాకుండా, ప్రోత్సాహకరమైన స్పందన వ ంరియు, పాల్గొన్న వారి నుండి సంలగ్నత లభించాయి. కొన్ని సమావే శాలకు ఫాకల్టీ మెంబర్లు కూడా హాజరయ్యారు. వారంతా ఈ కార్యక్రమ సారంశాన్నీ, దీని ద్వారా వెలువరిస్తున్న విలువలను కొనియాడారు.

దాదాపు 27 మంది విద్యార్థులు పద్ధతి ప్రకారం ధ్యానం చేయటం ప్రారంభించారు. సిట్టింగ్స్ తీసుకొన్నారు. కాలేజి ఆవరణలో సత్సంగులు నిర్వహించబడ్డాయి. పాల్గొన్నవారందరికి కూడా శ్రీ A.K. గురవ్ గారు, ఘనమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ సందర్భంలో విద్యార్థులు వారి వారి అనుభవాలను పంచుకొన్నారు. ధ్యాన సాంకేతికత వారికెలా ఉపయోగపడింది వివ రించారు.

ఎక్కువ మంది విద్యార్థులకు ఈ లాభాలను విస్తరించటం కొరకు జూలై 2015 నుండి టైం టేబుల్లో యు–కనెక్ట్ కొరకు ప్రత్యక షెడ్యూల్ ఏర్పాటు చేయబడుతుందని ప్రకటించబడింది.

### కలకత్తా

B.M.A. కలకత్తాలో యు–కనెక్ట్ ఫాకల్టీ డెవలపుమెంట్ ఓరియెంటేషన్ వర్క్‌షాప్ మార్చి 14 మరియు 15 తేదిలలో నిర్వహించబడింది. ఈ వర్క్‌షాపుకి బీహార్, జార్ఖండ్, అస్సాం, మరియు పశ్చిమ బెంగాల్ నుండి సుమారు 75 మంది హాజరయ్యారు. పాల్గొన్నవారికి సమూలంగా యు–కనెక్ట్ గురించి ప్రాథమిక అవగాహన ఇవ్వబడింది. తరువాత కోఆర్డినేటర్లు, ఫెసిలిటేటర్లు, మరియు ఫ్యాకల్టీల యొక్క పాత్ర గురించీ , విధుల గురించీ, విద్యాసంస్థలను ఎలా సంప్రదించాలి, యు–కనెక్ట్ బృందం తయారు చేసిన మెటీరియల్ గురించి చర్చలు జరిగాయి. పాల్గొన్నవారంతా ఐదు బృందాలుగా విడిపోయారు. ప్రతి బృందానికి యు–కనెక్ట్ పాఠ్య ప్రణాళికలో ఒక అధ్యాయం ఇవ్వబడింది. కేటాయించబడిన విషయంపై వారు ఒక 'మాదిరి కార్యక్రమాన్ని' ప్రదర్శించాలి. ఫీడ్ బాక్ సెషన్ మరియు చేపట్టవలసిన కార్యక్రమాల నిర్ణయంతో ఈ కార్యక్రమం ముగిసింది.





## A.P నార్త్

UConnect news contd...



మార్చ్ 14, మరియు 15 తేదీలలో జోన్ 1A పరిధిలోని వరంగల్ ఆశ్రమం, అశ్వాపురం సెంటర్ మరియు సత్తుపల్లి సెంటర్ల లో మాదిరి ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ధ్యానము, విలువలు, యోగ, మతము, 'అంతర్గత అభివృద్ధి బాహ్య అభివృద్ధికి దారి తీస్తుంది' అనే విషయాలపై ప్రసంగించారు. తదుపరి మాస్టరు గారి వీడియో ప్రదర్శించారు. యువత తోపాటు చాలామంది స్థానిక అభ్యాసులు మరియు ప్రిసెప్టర్లు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యువజనులందరికీ ఒకరినొకరు తెలిసికొనుటకు మరియు సహజ మార్గముతో కలుపుటకు ఒక అవకాశం కల్పించింది. విద్యార్థులు ఉత్సుకతతో మరియు నిష్కాపట్యముతోను పాల్గొన్నారు.

యు- కనెక్ట్ పనిలో పాలుపంచుకోవడానికి దయచేసి దీనికి సబ్ స్క్రైబ్ చేయండి:

http://www.sahajmarg.org/resources/programs/uconnect

## విలువల విద్య



SHPT ప్రారంభించిన విలువల విద్య దేశంలోని వివిధ ప్రాంతాలలో మంచి ఊపు మీద ఉంది. చాలా పాఠశాలలు ఏప్రిల్ నుండి మొదలయ్యే నూతన విద్యా సంవత్సర పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా చేర్చటానికి విలువల విద్యని ఎంచుకొన్నాయి. మనకు అందిన కొన్ని సమాచారాలు.

విలువల విద్య సిలబసును ఏప్రిల్ లో **రబ్రియవాస్**(రాజస్తాన్)లోని అంబుజా పబ్లిక్ స్కూల్ లో 8,9 తరగతులకు ప్రవేశ పెట్టారు. ప్రాధమిక తరగతుల తరువాత విద్యార్థులు తరగతుల పట్ల అనుకూల దృక్పధాన్నిచూపారు, ఉత్సుకతతో స్పందించారు.



విలువల విద్య సిలబసును సెయింట్ మైఖేల్ స్కూల్ లో, 2015–2016 విద్యా సంవత్సరం కాలానికి ప్రారంభించ బడింది. 9, 8, గ్రేడులకు వరుసగా ఏప్రియల్ 7, 11 తేదీలలో తగతులు నిర్వహించబడ్డాయి. ఉత్సాహంగా నేర్చుకోవడం ద్వారా ఆరు ప్రధాన విలువలను ఆకళింపు చేసుకోవటంపై అవగాహన కల్పించారు. మొత్తంమీద ఇవన్నీ కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న అత్యంత ఆసక్తికరమైన తరగతులు.

ఏప్రిల్ 7 న ఉపాధ్యాయుల కొరకు కేంద్రీయ విద్యాలయ నం.2, రైల్వే కాలనీ, **ఝూపటాపూర్** నందు విలువల విద్య కార్యక్రమము పైన, ఒక అవగాహనసదస్సు ఏర్పాటు చేయబడింది. పాల్గొన్నవారికి విలువల గురించి బాల్యములో శిక్షణ ఇవ్వవలసిన ఆవశ్యకతను విశేషించి చెప్తూ, స్థూలంగా కార్యక్రమాన్ని గురించి అవగాహన ఇవ్వబడింది. సమావేశం చివర్లో ఉపాధ్యాయులు, తరగతుల నిర్వహణలో వాలంటీర్లకు సహకరిస్తామని వాగ్దానం చేసారు.




మీ ప్రాంతంలో విలువల విద్య లో వాలంటీర్ గా పాల్గొనుటకు దయ చేసి దర్శించండి:

http://www.sahajmarg.org/resources/programs/values-education

## యువత కార్యక్రమాలు

### షోలవందన్, తమిళనాడు



షోలవందన్, శివగంగై, చిన్నలపట్టి మరియు మదురై కేంద్రాలకు చెందిన 30 మంది అభ్యాసులకు ఏప్రిల్ 14 వ తారీఖున ఒక కార్యక్రమం నిర్వహించబడినది. అభ్యాసులు మాస్టర్, మిషన్, పద్ధతి (method) అంశములదిశగా అభివృద్ధి చెందేటట్లు తమ తమ సెంటర్లలో రూపొందించిన కార్యక్రమాల అనుభవాలను అందరితో పాలుపంచుకొన్నారు. సత్యోదయము పుస్తకము నుండి మరియు "మనలో అవసరమైన మార్పును ఎలా తీసుకురావాలి" అనే అంశములపై మాస్టర్‌గారి వ్యాఖ్యలతో ఒక ప్రెజెంటేషన్ ఇవ్వబడినది. చివరిగా, మిషన్ అభివృద్ధికి భవిష్యత్తులో చేయవలసిన పనులను గూర్చి యువత చర్చించుకొన్నారు. ఈ ఒక రోజు కార్యక్రమములో పాల్గొన్నవారందరికీ ఇది ఆధ్యాత్మిక రిట్రీట్ (Spiritual Retreat) గా అనిపించింది.

### హుబ్లీ, కర్నాటక

ఉత్తర కర్ణాటకలోని పలు సెంటర్లనుండి వచ్చిన 42 మంది యువ అభ్యాసులకు మార్చి 13, 14 తారీఖులలో హుబ్లీ సెంటర్‌లో ఒక 2 రోజుల యువత సదస్సు (Youth Seminar) నిర్వహించబడినది. హుబ్లీ సెంటర్‌కు చెందిన యువ అభ్యాసుల జట్టు, ఒక నెలకు పైగా ముమ్మరంగా పనిచేసి, స్వయంగా కొన్ని కేంద్రాలను సందర్శించి ఆయా కేంద్రాలలో యువతను ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రేరణ కలిగించింది. లక్ష్యము, ఆధ్యాత్మిక యాత్ర, సాధన మరియు ప్రాణాహుతి ప్రసారం వంటి అంశాలపై వారు ఒక పరస్పర చర్చాగోష్ఠిలో పాల్గొనడం, వారిని వారు ఆత్మపరిశీలనము మరియు స్వీయ వ్యక్తీకరణ చేసుకోవడానికి తగినంత ప్రాముఖ్యతను సంతరించింది. కార్యక్రమాల జాబితాలో ఉదయపు భౌతిక వ్యాయామం, సత్సంగ్, గోల్డెన్ సైలెన్స్ (నిర్దేశించిన సమయము వరకు మౌనంగా ఉండుట), ఆటలు, విహార యాత్ర మరియు సాయంత్రపు నిర్మలీకరణ చేర్చబడ్డాయి.



## వేసవి శిబిరం ( Summer Camp ), ఘజియాబాద్

శాంతి కుంజ్ ఆశ్రమములో ఏప్రిల్ 11, 12 తారీఖులలో పిల్లలకు ఒక వేసవి శిబిరం నిర్వహించబడినది. ఘజియాబాద్, నోయిడా మరియు వైశాలి సెంటర్లకి చెందిన పిల్లలు ఈ శిబిరంలో పాల్గొన్న, ప్రతిఒక్కరికీ వెల్‌కం కిట్ ఇవ్వబడినది.

క్యాంప్ యొక్క థీమ్ 'ఇంద్రధనస్సు'. చాలా క్రాఫ్ట్ వర్క్స్ మరియు అన్నిచోట్ల రంగులు వెదజల్లడంతో ఆశ్రమ వాతావరణమంతా కళాత్మకంగా అలంకరించబడినది. శిబిరం ఏరోబిక్స్ సెషన్‌తో ప్రారంభమైంది. అల్పాహార సమయంలో "మనవద్ద ఉన్నదానిని పంచుకోవడం", "ఇతరులను సంరక్షించడం" వంటి విలువలు మరియు "కథలు చెప్పడం" సాధన చేయబడ్డాయి. తరువాత చిత్తుపదార్థములను ఉపయోగించి 'ఆర్ట్ అండ్ క్రాఫ్ట్' సెషన్ నిర్వహించబడినది. మధ్యాహ్న భోజనానంతరము 'పప్పెట్ షో' మరియు సినిమా ప్రదర్శించబడ్డాయి. సాయంత్రపు సమయంలో ఆశ్రమ పరిసరాలను శుభ్రం చేయడం, ధ్యాన మందిరములో కుర్చీలను కడగడం మరియు మొక్కలకు నీరుపోయడం వంటి స్వయంసేవక కార్యక్రమములు నిర్వహించబడ్డాయి. పనిచేయడంలో పిల్లలు చాలా ఆనందాన్ని, క్రమశిక్షణను కనబరిచారు.

ఫుట్‌బాల్, క్రికెట్ మరియు టగ్-ఆఫ్-వార్ ఆటలను స్వయంసేవకులు నిర్వహించారు. పిల్లలు "డంబ్ చరేడ్స్" (Dumb Charades) అనే ఆటను, సాయంత్రం ఏరోబిక్స్ సెషన్లను బాగా ఆనందించారు. దినచర్య పుస్తకము ఎ వ్రాయడము, రాత్రి ప్రార్థనలతో మొదటి రోజు ముగిసినది.



తరువాతిరోజు ఉదయం, అల్పాహారానంతరము ఏరోబిక్స్ సెషన్ నిర్వహించబడినది. ఆదివారపు సత్సంగ్ హాజరవ్వడానికి అభ్యాసులందరూ ధ్యానమందిరానికి వెళ్ళిపోగా, పిల్లలు పిల్లల సెంటర్ (Children Centre) ను అలంకరించి, ఆటలు ఆడుకొన్నారు. "మనవద్ద ఉన్నదానిని పంచుకోవడం వ మరియు ఇతరులను సంరక్షించడం" (Sharing and Caring), "కలిసికట్టుగా ఉండి ఉత్తేజితమవడం (Team Spirit)", ఐకమత్యము, శ్రమించడం, ప్రకృతి పట్ల గౌరవం , సహజీవనం మరియు పరస్పర సహకారం వంటి విషయములను గురించి వారు సంభాషించుకొని, ఆ విలువలను మెచ్చుకొన్నారు. తరువాతి సంవత్సరం వచ్చే వేసవి శిబిరం గురించి ఎదురుచూస్తూ పిల్లలందరూ తమ తమ ఇళ్లకు ఆతృతతో వెళ్ళారు.

## వార్తా సంకలనములు

### సిలిగురి, పశ్చిమ బెంగాల్

సిలిగురిలో 'కంచంగ' ఆట మైదానములో ఏప్రిల్ 14 నుండి 22 , 2015 వరకు నిర్వహించిన 'పశ్చిమ బెంగాల్ పుస్తక ప్రదర్శన' సిలిగురి సెంటర్ జరిగింది. SHPT సమాచార కేంద్రము ఏర్పాటు చేయబడి, చాలా మిషన్ పుస్తకముల అమ్మకానికి దోహదపడింది. దీనికి మంచి స్పందన లభించింది. చాలా మంది ధ్యానము, సహజ మార్గ సాధనా పద్దతులను తెలుసుకొనడాని ఇష్టపడ్డారు.



### కోయంబత్తూర్, తమిళ నాడు

కోయంబత్తూర్ విమానాశ్రయానికి దగ్గరగా నివసిస్తున్న 40 మంది అభ్యాసుల సౌకర్యార్ధం, ఒక ఉప- కేంద్రమును ఏప్రిల్ 5వ తారీఖున ప్రారంభించడం జరిగినది. సో॥ టి.వి.వి.రావుగారు, జోనల్ ఇన్‌చార్జ్ ఉదయం 7.30 గంటలకు సత్సంగ్ నిర్వహించారు. మిషన్‌లో ముందునుండి ఉన్న 80 మంది అభ్యాసులతో పాటు, 10 మంది క్రొత్తగా మిషన్‌లో చేరిన అభ్యాసులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తరువాత నిర్వహించబడిన ప్రశ్నలు-జవాబుల కార్యక్రమములో ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు కోయంబత్తూర్ సెంటర్-ఇన్-చార్జ్, సో॥ టి.ఎస్.మనియమ్ మరియు జోనల్-ఇన్-చార్జ్‌లు సమాధానములు చెప్పారు. అనుభవాలను పాలుపంచుకొనే కార్యక్రమమానంతరం రెండవసారి నిర్వహించిన సత్సంగ్ మరియు మధ్యాహ్న భోజనంతో ఈ కార్యక్రమము ముగిసినది.

### భిల్వారా, రాజస్థాన్



మార్చి 8 వ తారీఖున సత్సంగానంతరం 'రేస్ విత్ లైఫ్' ( జీవితంతో పోటీ పడటం ) అనే థీంతో ఇవ్వబడిన ప్రెజెంటేషన్ కు అభ్యాసుల స్నేహితులు, బంధువులు కూడా ఆహ్వానింపబడ్డారు. ఈ క్రింద ఇవ్వబడిన, జీవితానికి సంబంధించిన 10 ప్రశ్నలపై ప్రేక్షకులను ప్రతిబింబించమని చెప్పడం జరిగినది : జీవితము ఒక ప్రయాణమా? లేదా ఒక పరుగుల పందెమా? అది ఒక పరుగుల పందెమైతే మనం దేనిగురించి పరిగెడుతున్నాము? మనందరము ఒకే దిశలో పరిగెడుతున్నామా? మనము మన దిశానిర్దేశము చేసుకొనడాని ఎందుకు ఒక్క క్షణమైనా ఆగకూడదు? తరువాత జరిగిన చర్చాకార్యక్రమములో, ఏ ప్రశ్న ఎక్కువ మంది ప్రేక్షకుల మనస్సులలో ఉందో తెలుసుకోవడమైనది. కార్యక్రమం చివర్లో ఫీడ్‌బాక్ ఫారములను నింపమని కోరారు. తామందరికీ ఈ కార్యక్రమం ఎంతో నచ్చిందనీ, మరల మరల నిర్వహించమని వారు కోరారు. అభ్యాసుల జీవితాలలో మార్పు తీసుకురాగల ఈ ప్రతిబింబించే ప్రక్రియను మొదలుపెట్టడంలో విజయాన్ని సాధించామని అభిప్రాయపడడం జరిగింది.

### మంగుళూర్, కర్నాటక



క్రెస్ట్ (CREST) డైరెక్టర్ సో॥ మోహన్‌దాస్‌గారు ఫిబ్రవరి 22 వ తారీఖున "భక్తిని ఎలా పెంపొందించుకోవాలి" అనే వర్క్‌షాప్‌ను నిర్వహించారు. మంగుళూరు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలనుండి వచ్చిన 69 అభ్యాసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాస్టర్‌గారి పట్ల భక్తితో ఉండవలసిన ప్రాముఖ్యతను, అది త్వరితగతిలో ఆధ్యాత్మిక అభివృద్ధికి ఎలా తోడ్పడుతుందో ఆయన వివరించారు. ఆ రకమైన భక్తిని అభివృద్ధి చేసుకొనడానికి తగిన ఆలోచనలను వెలిబుచ్చమనీ, ఈ ప్రయత్నంలో వచ్చే అవరోధాలను వ్రాయమని అభ్యాసులను అడగడం జరిగినది.

ఈ విషయంపై మధ్యాహ్న భోజనానంతరము సాముహిక చర్చ (Group Discussion ) జరిగింది. ఈ కార్యక్రమంలో వెలిబుచ్చిన ఆలోచనలను, సలహాలను క్లుప్తపరుస్తూ, సో॥ మోహన్‌దాస్ "ప్రతీ అభ్యాసి ఈ సలహాలలో మూడు లేదా నాలుగింటిని తీవ్రంగా పాటిస్తే, ఆ అభ్యాసీ సోదరుడు లేదా సోదరి తప్పకుండా భక్తిని పెంపొందించుకోవచ్చని, ఆ అభ్యాసీలో ఆధ్యాత్మిక అభివృద్ధి చాలా వేగవంతంగా ఉంటుందనీ చెప్పారు. తరువాత నిర్వహించిన ప్రశ్నలు-సమాధానముల కార్యక్రమం కొన్ని సందేహాలను నివృత్తి చేయగలిగినది. అభ్యాసులు వారు ఏమి అర్ధం చేసుకొని ఆకళింపు చేసుకొన్నారో ఆ విషయముపై 10 నిమిషములసేపు ఆత్మపరిశీలనము చేసుకొని , స్వయంగా భక్తిని పెంపొందించుకొనవలెనని సూచించడమైనది. తరువాత ప్రతీ ఒక్కరు ఒక విషయమును వేరొకరితో పంచుకోవడం జరిగినది. సాయంత్రము 4 గంటలకు నిర్వహించిన సత్సంగ్‌తో వర్క్‌షాప్ ముగిసింది.

To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2015 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. “Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.